# యెహోవ మన దేవుడు

కీర్తనకారుడు ఇలా చెబుతున్నాడు... “యెహోవ అందరికి ఉపకారి అయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి.” (కీర్తన. 145:9) అన్నిటిని గూర్చి చెప్పబడిన యీ వివరణ భౌతిక ప్రపంచము యొక్క పరిపూర్ణమైన సరిహద్దులకు తీసుకొనిపొవుచున్నది, మరియు అధిక వినయముగల, అత్యంత గణమైన, వివేకముగల ప్రాణిని కూడా గ్రహించును. శృష్టి మొత్తము ఆయన కాపుదలతో ఉన్నది. మన దేవుడైన యెహోవా జగత్తు అంతటికిని గొప్ప చక్రవర్తి. ఆయన జ్ఞానము, శక్తి, మంచితనము, దయాలత్వము, అత్యున్నతమైన స్థానములోని బాధ్యతలన్నిటికి అధిక సమమైనవి. ఎవరికైతే అట్టి బాధ్యతను వహించుటకు, భరించుటకు సామర్థ్యము గలదో ఆ వ్యక్తి యొక్క మానశిక ఆధారములను గ్రహించుటకు మానవ మనస్సు దాని ప్రయత్నములందు తడబడును. ఎన్నడును తప్పిపోని జ్ఞాపక శక్తిని గూర్చి ఒక క్షణము ఆలోచించుము. ఎన్నడును న్యాయము తప్పని తీర్పుగురించి, ఎన్నటికిని తప్పిపోని నిత్యత్వము కొరకు యోచించు జ్ఞానమును గురించి ఒక క్షణము ఆలోచించుము, మరియు ఆ సమయములు రాబోవు యుగముల కొరకు నిర్ధోషమైన, కచ్చితమైన, ఆ ప్రణాళిక గూర్చి ఒక క్షణము ఆలోచించుము. చైతన్య మైనదైనను, చైతన్యము కానిదైనను, ప్రతి వ్యతీరేకతకు ఆధారమగు వాటిని, నియంత్రణ చేయగల శక్తిని మరియు నైపుణ్యమును గూర్చి, మరియు ఆయన యొక్క అద్భుత ఉద్దేశముల సఫల్యము కొరకు అన్నియు కలిసి పనిచేయు వాటిని గూర్చి ఆలోచించుము. యెడతెగక విసుకని జాగరూకత నుండి లేదా విశ్వా పరిపాలన యొక్క సంరక్షణ నుండి అలసట కొరని వాని గూర్చి ఆలోచించుము. ఎవరు ఎప్పుడు కునుకరో, ఎవ్వరి చెవ్వులు ఎల్లప్పుడు తెరవబడియుండునో, అన్ని అవసరములు ఎల్లప్పుడు ఎవనికితెలియునో, మరియు విశాలమైన అధికారము యొక్క అన్ని ప్రయోజనములయందు చురుకుగా నున్నారో వారిని గూర్చి ఆలోచించుచుము.

**R 1560:2**